## నిప్పంటుకొని మామిడి తోటలు దగ్ధం..!





**వర్ధన్నపేట డివిజన్, (పర్వతగిరి) మే 21,(సాక్ష్యం న్యూస్):** పర్వతగిరి మండలం కల్లెడలో గ్రామం లో ఓ రైతు ఉన్న నాలుక కు మందు పెడితే కొండా నాలుక ఉడినట్లు అయింది ఓ రైతు పరిస్థితి. కల్లెడ గ్రామానికి చెందిన ఓ రైతు తన పంట పొలాల్లో వ్యవసాయ వ్యర్థాలను కాల్చడానికి గాను నిప్పంటించాడు. గాలులు వ్యాపించడం తో ఎండిన ఆకులు ఆలమూలు ఒక్కసారిగా నిప్పు అంటుకొని గాలికి తోడై పక్కనే ఉన్న ఎన్నమనేని వెంకటేశ్వరరావు, సంజీవరావుకు చెందిన 9 ఎకరాల మామిడి తోట, కొత్తపెల్లి మోహన్ రావు, తిరుపతిరావుకు చెందిన 30 ఎకరాల మామిడి తోటల వైపు మంటలు వ్యాపించి మామిడి తోట అంటుకొని దగ్ధమైంది. ప్రమాదవ శాత్తు జరిగిన ఈ ప్రమాదం తో భారీ నష్టం వాటిల్లిందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు.

## పార్కింగ్ స్థలాలను పరిశీలించిన వరంగల్ సిపి



**హనుమకొండ 21 మే (సాక్ష్యం)** ట్రై సిటి పరిధిలో ట్రాఫిక్ సమస్యలను అధిగమించడం హనుమకొండ, వరంగల్ ప్రాంతాల్లో ప్రధాన రోడ్డు మార్గంలో వాహన పార్కింగ్ కోసం అవసరమైన స్థలాలను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్‌సింగ్ గురువారం సంబంధిత అధికారులతో కల్సి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ రోజు ఉదయం వరంగల్ పోలీస్ కమిషనర్ ట్రాఫిక్ అధికారులతో కలసి హనుమకొండలోని అశోక జంక్షన్, హన్మకొండ చౌరస్తా, ఏనుగుల గడ్డతో పాటు వరంగల్ నగరంలో పోచమ్మ మైదాన్, హెడ్ పోస్టాఫీస్ ప్రాంతాలను సందర్శించి ఈ ప్రాంతాల్లో వాహన పార్కింగ్ ఎర్పాటుకు అవసరమైన స్థల విస్తీర్ణం, సాధ్యాసాధ్యాలపై వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులతో క్షేత్ర స్థాయిలో అధికారులతో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రధానంగా ట్రై సిటి ట్రాఫిక్ సమస్య అధిగమించేందుకుగా వ్యాపార సముదాయాలు, షాపింగ్ మాల్స్ ముందుగా వాహనాలను పార్కింగ్ చేయకుండా భవన సెల్లార్లలో వాహనాలను పార్కింగ్ చేసే విధంగా సంబంధిత వ్యాపారస్తులను ట్రాఫిక్ అధికారులు అదేశించాలని తద్వారా కొద్ది వరకు పార్కింగ్ సమస్యను అధిగమించగలమని పోలీస్ కమిషనర్ పెర్కోన్నారు. సిపి వెంట సెంట్రల్ జోన్ డిసిపి దార కవిత, ట్రైనీ ఐపిఎస్ మనీషా నేహ్రా, ట్రాఫిక్ అడిషినల్ డిసిపి ప్రభాకర్ రావు, ట్రాఫిక్ ఎసిపి సత్యానారయణ, ట్రాఫిక్ ఇన్స్‌స్పెక్టర్లు వెంకన్న, సుజాత, హన్మకొండ, మట్టెవాడ ఇన్స్‌సెక్టర్లు శివకుమార్, కరుణాకర్‌తో పాటు ట్రాఫిక్ ఎస్.ఐలు, మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు, సిబ్బంది పాల్గోన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలలో

### అవకతవకలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి: భాజపా



**పాలకుర్తి మే21(సాక్ష్యం):** పాలకుర్తి మండలంలోని పలు మొక్కజొన్న ,వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవకతవకలకు పాల్పడుతూ రైతులను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తున్న నిర్వాహకులపై చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు మారం రవికుమార్ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి భాగాల నవీన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ మండలంలోని ఐకెపి, ఎఫ్ ఎస్ సి ఎస్ సెంటర్ల ద్వారా నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నాణ్యత, తేమ పేరుమీద రైతులను హింసిస్తూ ఇబ్బంది పెడుతూ ఒక బస్తా పై మూడు నుంచి ఐదు కేజీల అదనపు ధాన్యాన్ని తీసుకుంటూ తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అటువంటి సెంటర్లను గుర్తించి అధికారులు చర్యలు తీసుకోక నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని, ఆరుగాలం కష్టపడి, పెట్టుబడులు అనేకంగా పెట్టి పండించిన పంటను అమ్ముకోలేక అప్పులపాలై రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, ఈ విషయాన్ని గ్రహించి కూడా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం సరైనది కాదని ప్రభుత్వం నిర్ణయించిన నాణ్యతకు కట్టుబడి రైతులు ధాన్యాన్ని తీసుకు వచ్చినా కూడా ఇబ్బంది పెట్టడం సరైనది కాదని దుయ్య బట్టారు .ఇప్పటికైనా రైతులు సొంతంగా కొనుగోలు చేసి తీసుకువచ్చిన గన్ని బ్యాగులను మరియు ఎగుమతి ఖర్చులను, హమాలీ ఖర్చులను ప్రభుత్వం తిరిగి వారికి అప్పజెప్పాలని లేనియెడల ఎలాంటి ఉద్యమానికైనా భారతీయ జనతా పార్టీ సిద్ధంగా ఉంటుందని అన్నారు వీలైనంత తొందరలో రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రానున్నది వర్షాకాలం కాబట్టి రైతులను ఇబ్బంది పెట్టకుండా కొనుగోలు జరపాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దుంపల సంపత్, మండల ప్రధాన కార్యదర్శులు వేల్పుల దేవురాజు, పూజారి మహేష్, సోషల్ మీడియా కన్వీనర్ చందు, సీనియర్ నాయకులు శ్రీనివాస్, ఇల్లవెల్లి యాకయ్య,గుగ్గిళ ముకుందము, సుధాకర్తదితరులు పాల్గొన్నారు

## బక్రీద్ నేపథ్యంలో గోవుల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా

– చెక్‌పోస్టులను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ జానకి



**మహబూబ్‌నగర్, మే 21 ( సాక్ష్యం బ్యూరో )** బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో గోవుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్‌పోస్టులను జిల్లా ఎస్పీ దరావత్ జానకి గురువారం మిడ్జిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. చెక్‌పోస్టు వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి వాహనాల తనిఖీలను కట్టుదిట్టంగా నిర్వహించాలని, అనుమానాస్పద వాహనాలను పూర్తిస్థాయిలో పరిశీలించాలని సూచించారు. గోవుల అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రత్యేక అప్రమత్తతతో విధులు నిర్వహించాలని ఆదేశించారు. బక్రీద్ పండుగ నేపథ్యంలో జిల్లాలో గోవుల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు అన్ని చెక్‌పోస్టుల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. అంతర్‌జిల్లా మార్గాల్లో వాహనాల తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం ఎస్పీ మిడ్జిల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి స్టేషన్ పరిసరాలు, రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరును పరిశీలించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని, ప్రజల ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఇదే సందర్భంగా రైతులకు ప్రత్యేక విజ్ఞప్తి చేస్తూ రహదారులపై ధాన్యాన్ని ఆరబెట్టరాదని ఎస్పీ సూచించారు. రోడ్లపై ధాన్యం ఆరబెట్టడం వల్ల వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉండటంతో పాటు రోడ్డు ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా రైతులు ఇతర వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ధాన్యాన్ని రోడ్లకు దూరంగా ఉన్న సురక్షిత ప్రదేశాల్లోనే ఆరబెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల రూరల్ సీఐ మహేష్, మిడ్జిల్ ఎస్సై శ్రీనివాస్ తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా ఉద్యోగి వేదన వర్ణనాతీతం..!

### నా పిల్లలకు దిక్కెవరు సార్..?" అంటూ అరణ్య రోదన

**మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సాక్ష్యం (మె 21)** మహబూబాబాద్ జిల్లాలోని ఓ మున్సిపాలిటీ కార్యాలయ తన పై స్థాయి అధికారి మాయ మాటలకు బలైన క్రింద స్థాయి మహిళా ఉద్యోగిని,స్పందించాల్సిన జిల్లా యంత్రాంగం మౌనం పేరుకు పెద్ద పెద్ద ఉద్యోగ సంఘాలు,బాధిత మహిళకు కొండంత అండగా ఉండాల్సి ఉన్న ఉద్యోగ సంఘాలు మౌనం.!దేనికి..? మహిళా ఉద్యోగి చావాలని వెళ్లింది.కానీ నా పిల్లలు ఎదురొచ్చి ఏడవడంతో అక్కున చేర్చుకుని పిల్లలను హత్తుకొని బ్రతికిపోయిన మహిళ.!సార్...మేడం, నేను చనిపోతే నా పిల్లలు అనాథలు అవుతారు..."సమస్య చెప్పుకుంటే నా బాధను కాదు...నా శరీరాన్ని చూసే చూపులు ఎదురయ్యాయి...ఉద్యోగం కాపాడుకోవాలంటే మౌనం వహించాల్సి వచ్చింది...ఇంట్లో పిల్లలకు జ్వరం వచ్చినా మందు కొనలేని పరిస్థితి...అంటూ ఓ మహిళా ఉద్యోగి గుండెల్ని పిండేసేలా విలపిస్తోంది.మహిళా రక్షణ గురించి సభల్లో పెద్ద పెద్ద మాటలు చెప్పే సమాజంఒక మహిళ నిజంగా కష్టాల్లో ఉన్నప్పుడు ఎందుకు మౌనంగా మారుతోంది..?మహిళా ఉద్యోగికి భరోసా ఇవ్వాల్సిన తోటి ఉద్యోగులు ఎక్కడ..?ఉద్యోగ సంఘాలు ఎక్కడ..?మహిళా కమిటీలు ఎక్కడ..?జిల్లా యంత్రాంగం స్పందించాల్సిన సమయం రాలేదా..?అనే ప్రశ్నలు ఇప్పుడు మహబూబాబాద్ జిల్లాలో చర్చనీయాంశమయ్యాయి.భర్త చనిపోయాడు...పిల్లల కోసం ఉద్యోగంలో చేరింది...మహబూబాబాద్ జిల్లాకు చెందిన లక్ష్మి (పేరు మార్చాం) పేద కుటుంబంలో జన్మించింది.2010లో భర్త మహేష్ (పేరు మార్చాం) వివాహం జరిగింది.కొంతకాలం కుటుంబ జీవితం సవ్యంగా సాగింది.కానీ 2019లో భర్త ను విధి వెక్కిరించింది.దాంతో జ్వరం,జాండిస్ అయ్యి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు.భర్త మృతితో ఆ కుటుంబం ఒక్కసారిగా రోడ్డున పడింది.ఇద్దరు చిన్న పిల్లలు...ఇంట్లో ఆదుకునే పరిస్థితి లేదు...కన్నీళ్లు తుడిచే మనిషి లేదు...ఆ సమయంలో పిల్లల భవిష్యత్తు కోసం ధైర్యం చేసి ప్రభుత్వ శాఖలో చిన్న ఉద్యోగంలో చేరింది.ఆమె అనుకుంది...ఉద్యోగం ఉంటే పిల్లలను చదివించగలను...అనుకుంది.కానీ ఆమె ఊహించని విధంగా... ఉద్యోగం ఆమెకు భరోసా కాకుండా భయంగా మారింది.తోటి ఉద్యోగిగా సహాయం చేయరా..?అంటూ మొదలైన మోసం అదే కార్యాలయంలో పనిచేస్తున్న ఓ సీనియర్ అసిస్టెంట్ మొదట చాలా మంచిగా మాట్లాడేవాడని బాధితురాలు చెబుతోంది.మా ఇంట్లో ఆరోగ్య సమస్యలు ఉన్నాయి...కొంత డబ్బు అవసరం...వచ్చే నెల జీతం రాగానే ఇస్తా...అంటూ నమ్మించాడని తెలిపింది.కొత్త ఉద్యోగి కావడం...ఉద్యోగ భయం ఉండడం...పైగా "మెమోలు ఇస్తా... షోకాజ్ పెడతా..." అంటూ బెదిరించడంతో ఆమె పూర్తిగా భయపడిపోయింది.మెడలో మంగళసూత్రం కూడా తాకట్టు పెట్టిన తల్లి మొదట ఒక తులం చైన్ తాకట్టు పెట్టి రూ.50,000 ఇచ్చింది.తర్వాత...అర తులం రింగ్ పెట్టి రూ.15,000చెవిపోగులు తాకట్టు పెట్టి రూ.62,000 మూడు తులాల మంగళసూత్రం పెట్టి రూ.3,14,000 మరో చైన్ పెట్టి రూ.1,08,000రింగులు పెట్టి వడ్డీల పేరుతో రూ.27,000 ఇలా మొత్తం రూ.5,76,000 అప్పు తీసుకువచ్చి ఇచ్చిందని తెలుస్తోంది.వడ్డీలతో కలిపి ప్రస్తుతం రూ.8 లక్షల వరకు అప్పుల భారం మోస్తోందని ఆవేదన వ్యక్తం చేసింది.ఒక తల్లి తన పిల్లల భవిష్యత్తు కోసం దాచుకున్న బంగారం...ఒక మహిళ జీవితానికి గుర్తైన మంగళసూత్రం...అన్నీ అప్పుల బారిన పడ్డాయి.బయట ప్రభుత్వ ఉద్యోగి...ఇంట్లో అయితే పస్తులు,పిల్లలకు జ్వరం వచ్చినా గోలీ కొనలేని పరిస్థితి...ఇంట్లో తినడానికి కూడా డబ్బులు లేవు.ఫైనాన్స్ వాళ్ల ఫోన్లు భయపెడుతున్నాయి.అంటూ ఆమె కన్నీళు పెట్టుకుంది.ఒకవైపు అప్పులు...మరోవైపు కార్యాలయ వేధింపులు..ఇంకోవైపు చిన్న పిల్లల భవిష్యత్తు...ఇవన్నీ కలిసి ఆమెను మానసికంగా కుంగదీశాయి.నువ్వెక్కడైనా చావు...అన్న మాట ఆమెను ఆత్మహత్య దాకా తీసుకెళ్లింది.తన డబ్బులు తిరిగి ఇవ్వాలని అడిగితే...నువ్వెక్కడైనా చావు... అంటూ అవమానించాడని ఆమె ఆరోపిస్తోంది.కుటుంబ సభ్యులకు చెబుతానంటే...చెబితే చంపేస్తా...అంటూ బెదిరించాడని తెలిపింది.అంతేకాదు...అందరి ముందే గొంతు పిసికాడని కూడా ఆరోపిస్తోంది.అవమానాలు భరించలేక...ఇక చనిపోవడమే మేలు...అని నిర్ణయించుకుందట.కానీ... పిల్లల ఏడుపు ఆమెను ఆపేసింది.ఆత్మహత్య చేసుకోవాలని బయటకు వెళ్తున్న సమయంలో...ఇద్దరు చిన్న పిల్లలు ఎదురొచ్చి..అమ్మా..." అంటూ ఏడవడంతో...ఆమె అడుగులు ఆగిపోయయంటనేను చనిపోతే నా పిల్లలు ఏమవుతారు..?అనే ఆలోచనతో మళ్లీ బ్రతకాలని నిర్ణయించుకుందట.ఆసుపత్రి నుంచి వచ్చిన తర్వాత కూడా వేధింపులేనా..?అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన తర్వాత కూడా ఆమెకు ప్రశాంతత దక్కలేదని తెలుస్తోంది.కొత్త కొత్త నంబర్లతో ఫోన్లు చేయడం...ఇంటికి రావడం...ఇంజక్షన్లు తీసుకురావడం...వంటి ఘటనలు జరిగాయని బాధితురాలు ఆరోపిస్తోంది. ఆ తర్వాత నుంచి తరచూ తలనొప్పి, కళ్లు తిరగడం,స్పృహ తప్పిపోవడం జరుగుతోందని చెబుతోంది.ఇప్పటికీ జీతం ఆపేస్తా... అంటూ బెదిరింపులా..? ప్రస్తుతం కూడా...నా మాట వినకపోతే హాజరు వేయను...జీతం ఆపేస్తా...అంటూ బెదిరింపులు వస్తున్నాయని మహిళ చెబుతోంది.ఇంట్లో పిల్లలు ప్రైవేట్ స్కూల్‌లో చదువుతున్నారని...స్కూల్ ఫీజులు కూడా కట్టలేని పరిస్థితి వచ్చిందని కన్నీటి పర్యంతమైంది.మహిళా రక్షణకు ఉన్న చట్టాలు ఏమంటున్నాయి..?మహిళా ఉద్యోగులపై వేధింపులు, మానసిక హింస,లైంగిక వేధింపులు, బెదిరింపులు జరిగిన సందర్భాల్లో భారత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది.వర్తించే ముఖ్యమైన చట్టాలు -- సెక్షన్లు:

IPC Section 354A -- మహిళపై లైంగిక వేధింపులు
IPC Section 354D -- స్టాకింగ్ / పదేపదే వేధించడం
IPC Section 506 -- బెదిరింపులు
IPC Section 509 -- మహిళ గౌరవాన్ని అవమానించే వ్యాఖ్యలు
IPC Section 323 -- దాడి / శారీరక హింస
IPC Section 406 / 420 -- నమ్మకద్రోహం, మోసం
POSH Act 2013 -- కార్యాలయాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం
Sexual Harassment of Women at Workplace Act -- మహిళా ఉద్యోగులకు రక్షణ కల్పించే ప్రత్యేక చట్టం.

ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో అంతర్గత ఫిర్యాదు కమిటీ (×జజ జశీఎఓవవ) ఉండాల్సిందేనని చట్టం స్పష్టం చెబుతుంది. ఒక మహిళా ఉద్యోగి కోసం జిల్లా అధికారులు స్పందించాల్సిన సమయం ఇదే...ఉద్యోగ భయం,ఆర్థిక మోసం,మానసిక వేధింపులు,కుటుంబ బాధ్యతలు,అప్పుల భారంఆత్మహత్య ఆలోచనలు ఇవన్నీ భరిస్తూ బతుకుతుంటే...సమాజం చూస్తూ ఉండాలా..?లేక స్పందించాలా..?జిల్లా కలెక్టర్...,జిల్లా ఎస్పీ...మహిళా కమిషన్...ఉద్యోగ సంఘాలు...ఈ ఘటనపై స్పందించి పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు."నా పిల్లల కోసం అయినా న్యాయం చేయండి...""నాకు కాదు సార్...నా పిల్లల భవిష్యత్తు కోసం అయినా న్యాయం చేయండి..."అంటూ ఆ మహిళ కన్నీళు పెట్టుకుంటోంది.ఆమె కళ్లలో కనిపిస్తున్న బాధ...ఒక మహిళది మాత్రమే కాదు...సమాజం మౌనం వల్ల నలిగిపోతున్న ఎన్నో మహిళల వేదన.జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాలు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూద్దాం

### జర్నలిస్టుల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు


# పంచకపోవడంలో ఆంతర్యం ఏమిటో

– కోట్ల రూపాయలతో నిర్మించిన తూర్పు జర్నలిస్టుల ఇండ్లు శిధిలావస్థకు చేరిన పట్టించుకోని పాలకులు







**వరంగల్, 21మే (సాక్ష్యం)** జర్నలిస్టుల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ రాష్ట్ర సమితి సర్కార్ – 2 లో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో 9 బ్లాక్ లతో 200 మంది జర్నలిస్టులకు నిర్మిస్తున్నట్లు ప్రకటించి 12 కోట్ల 60 లక్షల నీధులతో గృహాలు పూర్తి చేసి అప్పటి రాష్ట్ర పురపాలక ఐటీ శాఖ మంత్రి కేటీ రామారావు, మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ జిల్లా యంత్రాంగం జూన్ 17, 2023 గృహప్రవేశాలు సైతం చేయించి ఐదుగురికి ఇచ్చారు కానీ ఎవరికీ పూర్తి స్థాయిలో చేతికి ఇవ్వక పోవడానికి గల కారణాలు ఏమిటనే సందేహాలు తలెత్తుతున్నాయి. గృహప్రవేశాలు చేసినప్పటి నుండి ఎన్నికల నిబంధన నియమావళి వచ్చేటప్పటికి నాలుగు నెలలు సమయం ఉన్నప్పటికీ అప్పటి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలోనే ఆదర్శంగా తీసుకొని ఆర్థిక నిధుల సమీకరణ పరిమితులు తీసుకువచ్చి నిర్మాణాలు చేపట్టి, పూర్తి చేసి యూనియన్ లను సమీకరించి లిస్టులలో తయారుచేసి సదరు లిస్టులను జిల్లా యంత్రాంగం కి కూడా పంపించి పంపించిన లిస్టులో ఒక్క జర్నలిస్టు కూడా ఇల్లు అందించకపోవడం పట్ల విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. క్షేత్రస్థాయిలో వాదన మరోలా ఉంది జర్నలిస్టుల కోసం కేటాయించిన ఇండ్లను స్థానిక కార్పొరేటర్లు కొంతమంది తమ కార్యకర్తలకు అందజేయనున్నట్లు అలాగే ఒక వర్గం జర్నలిస్టులు తమకు ఎక్కువ కావాలని కోరినట్లు, మరో సమస్య గతంలోనే ఈ స్థలాన్ని ఇల్లు లేని దారిద్రరేఖకు దిగువన ఉన్న పేదవర్గాలకు పంచినట్లు ఈ విషయం న్యాయస్థానంలో ఉన్నందున కొంత అలజడి చెలరేగి ఇండ్ల పంపిణీ ఆగినట్లు చెబుతున్నారు. కానీ ఇవేవీ సరైన విషయాలు కావనీ అన్ని సమస్యలు పరిష్కరించి ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేశాక ఇండ్లు పంచే క్రమంలో ఎన్నికలకు ఇండ్ల పంపగానికి చాలా సమయమే ఉన్నప్పటికీ అప్పటి వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ తాను శ్రమించి స్వప్నించి జర్నలిస్టు లోకానికి రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీని ఎందుకు ఇవ్వకుండా ఉన్నారో వారికి తెలియాలి. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా స్థానిక శాసన సభ్యురాలు మంత్రిగా ఉన్నప్పటికీ అనేకమార్లు మంత్రిని కలిసినప్పటికీ వరంగల్ తూర్పు జర్నలిస్టుల మనోవేదనను పట్టించుకోవడంలో సుముఖత వ్యక్తం చేయడం లేదు, పైగా ఇతర నియోజకవర్గాల జర్నలిస్టు నేతలతో వరంగల్ తూర్పుకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక చేయడంలో నిమగ్నమై తూర్పు జర్నలిస్టు యూనియన్లను ఖాతరు చేయక పరకాల, హనుమకొండ, ఇతర నియోజకవర్గాలలో ఉన్న జర్నలిస్టులకు ప్రాధాన్యతనిస్తూ ఈ లక్ష్యంతో నైతే నిర్మాణాలు చేపట్టారు వారికి సరైన న్యాయం చేయకుండా అవమానిస్తున్నట్లు జర్నలిస్టులు వాపోతున్నారు. ఇక్కడ కట్టిన ఇండ్లను తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపనేని నరేందర్ నియోజకవర్గ జర్నలిస్టులకు నిర్మించి ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రయత్నాలు సాగించి ఎందుకు ఇవ్వలేదు వారికే తెలియాలి, ఇక్కడ కట్టిన ఇండ్లను వేరే ప్రాంత జర్నలిస్టులకు ఇస్తామని చెబుతున్న ప్రస్తుత పెద్దలకు ఇతర ప్రాంతాల్లో తూర్పు జర్నలిస్టులకు అవకాశం కల్పిస్తారా, వారు ఇతర నియోజకవర్గాలకు వెళ్లినప్పుడు ఎక్కడ స్థలాలు గాని ఇండ్లు గాని ఇక్కడ జర్నలిస్టులకు ఇప్పించగలరా వారే సమాలోచనలు చేయాలి. ఇంత తతంగం నడిపిస్తున్న రాజకీయ క్షేత్రంలో గతంలో ఇల్లు నిర్మించిన మాజీ శాసనసభ్యులు ప్రస్తుతం అధికారంలో ఉన్న మంత్రి ఇప్పటికీ ఇండ్లు ఇవ్వక శిధిలమవుతున్న కోట్ల రూపాయల ప్రజాధనాన్ని కాపాడటంలో పూర్తిగా విఫలం కావడమే గాక ప్రజల పక్షాన పోరాడవలసిన ప్రతిపక్షాలు పట్టించుకోకపోవడం పట్ల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. కట్టిన ఇండ్లను పంచడంలో వచ్చిన ఇబ్బందులు ఏమిటో మాజీ ఎమ్మెల్యే ఎందుకు పంచ లేకపోయారో ప్రజలకు తెలిపాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని జర్నలిస్టులు, ప్రజాధనంతో నిర్మించిన దూపకుంట ఇండ్లను సైతం పేద ప్రజలకు పంచకుంట ఆపిన పాలకుల వైఖరి ఏమిటో తెలుపాలని ప్రజలు కోరుతున్నారు.

